
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.3, కనిష్ఠం 15.6



నిజామాబాద్
జిల్లా వార్తలు

గురువారం 21 నవంబరు 2024



సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో..

• ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



• కళాకారుల సాంస్కృతిక పదర్శనలు



అభివృద్ధి పథంలో రాష్ట్రం

- ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాల అమలు
- ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి
- ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు

నిజామాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ముఖ్యంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఈ సంవత్సరం కాలంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో బుధవారం సాయంత్రం జరిగిన ప్రజాపాలన ఉత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే పనులు జరగవని అభివృద్ధి కుంటుపడుతుందని గత ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్‌తో పాటు ఇతర పార్టీ నేతలు ప్రచారం చేశారని అన్నారు. అన్ని అడ్డంకులను తట్టుకొని ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గత సీఎం హయాంలో పదేళ్ల కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రంలో కాళేశ్వరం పేరు చెప్పి పదేళ్ల పాటు ప్రకటనలు చేశారని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకుండానే అత్యధికంగా ధాన్యం దిగుబడిని రాష్ట్రంలో సాధించామని ఇది ప్రభుత్వ కృషి వల్లనే జరిగిందన్నారు. రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం వల్ల వరిసాగు ఎక్కువగా జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ చేపట్టామన్నారు. ఉన్నత విద్యను మెరుగు పరిచేందుకు వైస్‌చాన్స్‌లర్‌ను విశ్వవిద్యాలయాలకు నియమించామన్నారు. కేసీఆర్ పాలనలో సెక్రెటరియేట్‌తో పాటు ప్రజాభవన్‌కు వెళ్లే పరిస్థితి ప్రజలకు లేదన్నారు. మంత్రులకు కూడా ప్రవేశం ఉండకపోయేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన ఈ సంవత్సరం కాలంలో ఎన్నో అభివృద్ధి పకార్య క్రమాలను ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తుం దని రాష్ట్ర సహకార సంఘాల లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని పథకాలను అమలు చేస్తున్నా మన్నార ు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పనులను చేపడుతు న్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని ప్రారం భించామన్నారు. జిల్లాలో డిసెంబర్ 17 నుంచి ఇప్పటి వరకు 3కోట్ల 16లక్షల మంది ఉచిత

మిగతా 8వ పేజీలో...

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో అంతడ్పుల నాగరాజు బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. సాంస్కృతిక సారథి బృందాలతో పాటు ప్రత్యేక బృందాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై ప్రదర్శనలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అధికారులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



• కళాకారుల సాంస్కృతిక పదర్శనలు

కొత్త చట్టాలపై నూతన కానిస్టేబుళ్లకు శిక్షణ

- డిచ్‌పల్లి పోలీసు బెటాలియన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 472 మంది జవాన్లు
- రిక్రూట్‌లో డిగ్రీ -278, బీటెక్ -33, పీజీ-34, బీ ఫార్మాసీ-02 ఇంటర్-115 మంది అభ్యర్థులు



7

యమ డేంజర్..!

- రోడ్డు విస్తరణలో మారని కల్వర్టులు
- కానరాని సూచిక బోర్డులు
- పట్టించుకోని అధికారులు
- నందిపేట-నిజామాబాద్ రోడ్డులో తరచూ ప్రమాదాలు

7



అవెన్యూ ప్లాంటేషన్‌తో గ్రామాలకు అందాలు

- చూడముచ్చటగా రోడ్లు, చెట్లు
- ఉపాధి హామీ పథకం కింద రెండేళ్ల పాటు చెట్ల నిర్వహణ
- కనువిందు చేస్తున్న ఏపుగా పెరిగిన పచ్చని చెట్లు



7



- అనధికార డిప్యూటేషన్లు వేసేందుకు ప్రయత్నం
- చివరి నిమిషంలో నిలిచిపోయిన డిప్యూటేషన్లు
- జిల్లాలో వివాదాస్పదమైన వ్యవహారం

డైట్ కళాశాల ఆగమాగం!

నిజామాబాద్ అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తు ఉపాధ్యాయులను తయారు చేసే డైట్ కళాశాల ఇప్పుడు ఆగ మాగం అయింది. డైట్ కళాశాలలో సరైన పర్య వేక్షణ లేక ఇష్టారాజ్యంగా కొనసాగుతోంది. 34 ఏళ్లగా డైట్ కళాశాలలోనే పనిచేస్తూ ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్న శ్రీనివాస్‌పై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ ఇప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. నిధుల దుర్వినియోగంతో పాటు విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన ఘటనపై గతంలో పీడీఎస్‌యూ, ఇతర విద్యార్థి సంఘాలు కలెక్టరేట్ ఎదుట ధర్నాలు చేసినప్పటికీ ఆ ప్రిన్సిపాల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న అశోక్ గతంలో డైట్ కళాశాలలో పనిచేసిన అనుభవం ఉంది. అయినప్పటికీ మంగళవారం ఆగమేఘాలపై ఐదుగురు ఉపాధ్యాయులకు డైట్ కళాశాలకు వేసిన డిప్యూటేషన్ల వ్యవహారం వివాదాస్పద మైంది. అర్హతలు లేకున్నప్పటికీ కామారెడ్డి జిల్లా నుంచి డైట్ కళాశాలకు ఐదుగురు బయోసైన్స్ టీచర్లను డిప్యూటేషన్‌లు వేశారు. డిప్యూటేషన్ల వ్యవహారం బయటకి పొక్కడంతో తిరిగి వాటిని రద్దు చేసినట్లు తెలుస్తోంది. డైట్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులకు కలెక్టర్ ద్వారా నియామకాలు చేపట్టాల్సి ఉన్నా ఆయనకు తెలియకుండా రాత్రికి రాత్రే డిప్యూటేషన్లు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ బయోసైన్స్ టీచర్ కాగా మరో ఐదుగురు సైన్స్ టీచర్లను డిప్యూటేషన్లు వేయడం అది అనుమతులు లేకుండా వేయడం వివాదాస్పదమైంది. ఎంఈడీ, పీజీ చేసిన ఉపాధ్యాయులు డైట్ కళాశాలలో బోధించేందుకు అర్హులు కానీ డిగ్రీ, బీఈడీలు పూర్తి చేసిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్లు వేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినప్పటికీ డిప్యూటేషన్లు వేశారు. ఏకంగా కామారెడ్డి జిల్లా నుంచి ఓ ఉపాధ్యాయురాలిని డిప్యూటేషన్ వేయడం వివాదానికి కారణమైంది. 317 జీవో అమలుకు నోచుకోకపోగా నిబంధనలకు విరుద్ధంగా ఇతర జిల్లాల నుంచి డైట్‌కు డిప్యూటేషన్ వేయడం విమర్శలకు తావిస్తోంది. అనుభవం ఉన్న ఎంతో మంది జిల్లాలో పనిచేస్తుండగా ఇతర జిల్లాల నుంచి డిప్యూటేషన్ వేయడం ఏమిటని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. ఎల్లారెడ్డి జీహెచ్‌ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఇస్రత్ సుల్తానా, జడ్పీహెచ్‌ఎస్ ఆర్మూర్‌లో పనిచేస్తున్న అస్రా నౌసిన్, జడ్పీ హెచ్‌ఎస్ నీలాలో పనిచేస్తున్న సయ్యద్ నయీం, జీహెచ్‌ఎస్ రుద్రూర్‌లో పనిచేస్తున్న సయ్యద్ యూసుఫ్, జీపీఎస్ ఖిల్లాలో పనిచేస్తున్న అలీమ్‌లకు డైట్ కళాశాలకు డిప్యూటేషన్లు ఇచ్చి రద్దు చేసినట్లు తెలుస్తోంది.





ధాన్యం పక్కదారి పట్టించిన.. మిల్లర్లపై చర్యలు!

- జిల్లాలో 62 మిల్లులకు నోటీసుల జారీ
- మొత్తం రూ.243.55 కోట్ల రికవరీకి ప్రయత్నాలు
- కొన్ని మిల్లులకు ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులు
- పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు అధికారుల ఏర్పాట్లు

నిజామాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో నాలుగేళ్ల క్రితం కొన్ని మిల్లులకు కేటాయించిన ధాన్యం పక్కదారి పట్టింది. వందల కోట్ల ధాన్యం మిల్లర్ల నుంచి బయటకు వెళ్లింది. ఎన్నిసార్లు మిల్లులకు నోటీసులు ఇచ్చినా సీఎంఆర్ కింద బియ్యాన్ని అందించకపోవడంతో అధికారులు చర్యలు చేపట్టారు. ఆ మిల్లుల నుంచి బకాయిలను రాబట్టేందుకు అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ధాన్యం తీసుకొని కస్టం మిల్లిం గ్ కింద బియ్యాన్ని ఇవ్వని మిల్లులపై చర్యలను చేపట్టారు. ధాన్యం నిల్వలను మా యం చేయడంతో పాటు నిర్ణీత సమయంలో సీఎంఆర్ కింద బియ్యాన్ని ఇవ్వని కొన్ని మిల్లులపై క్రిమినల్ కేసులను నమోదు చేశారు. మరికొన్ని మిల్లులపై ఆర్ఆర్ యాక్ట్ కింద కేసులను నమోదు చేయడంతో పాటు ఆస్తుల జప్తును చేసేందుకు సిద్ధమవుతున్నారు. కొన్ని మిల్లులకు నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం నుంచి ఒత్తిళ్లు పెరగడం గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కేటాయింపులు జరిగిన నాలుగేళ్ల పాటు బియ్యం ఇవ్వని మిల్లులపై పూర్తిస్థాయిలో నజర్ పెట్టారు. గడువు ఇచ్చిన సీఎంఆర్ కింద బియ్యం ఇవ్వని మిల్లుల యజమానులపై చర్యలకు సిద్ధమ వుతున్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రితో పాటు ఎమ్మె ల్యేలు ఇప్పటికే పలు దఫాలు సమీక్షించారు. రాష్ట్రస్థాయిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్షించి రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం పక్కదారి పట్టించిన మిల్లుల యజమానులపై చర్యలు తీసుకోవడంతో పాటు ధాన్యానికి సంబంధించిన డబ్బులను వసూలు చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు ఈ చర్యలను చేపట్టారు. కేసులు నమోదు చేసిన అధికారులు ధాన్యంకు సంబంధించిన డబ్బులను రాబట్టేందుకు సిద్ధమవుతున్నారు. కొన్ని మిల్లుల యజమానులు బియ్యం ఇచ్చేందుకు సిద్ధమవుతుండగా మరికొంత మంది ధాన్యంకు సంబంధించిన డబ్బులు చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రెండు సీజన్‌లలో ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను రెండు సీజన్‌లో చేస్తున్నారు. కొన్న ధాన్యాన్ని జిల్లాలోని మిల్లుల కెపాసిటీకి అనుగుణంగా కేటాయింపులను చేస్తున్నారు. సీఎంఆర్ కింద బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించే విధంగా నిబంధనలను పెడుతున్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు చేపట్టిన అధికారులు 2019, 2020, 2021 సంవత్సరంలో యథావిధిగా మిల్లులకు కేటాయింపులు చేశారు. జిల్లాలోని 62 మిల్లులు ఆ మూడు సంవత్సరాల్లో నాలుగు సీజన్‌లకు సంబంధించిన ధాన్యానికి సంబంధించి బియ్యాన్ని సీఎంఆర్ కింద అందించలేదు. అధికారులు ఎన్నిసార్లు బియ్యాన్ని అందించాలని ఆదేశాలు ఇచ్చిన పట్టించుకోలేదు. ప్రజాప్రతినిధుల ద్వారా ఒత్తిడి తెస్తూ గడువు పెంచుకుంటూ వాయిదా వేస్తూ వచ్చారు. ఆ ధాన్యానికి సంబంధించిన బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో అమ్మకాలను చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మిల్లులపై తనిఖీలను చేపట్టారు. ఒక్కొక్క మిల్లులో ధాన్యం ఎంత కేటాయించారో స్టాక్ రిజిస్టర్ ఆధారంగా పరిశీలించారు. పలు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయడంతో పాటు చాలా మిల్లుల్లో ధాన్యం నిల్వలు లేనట్లు గుర్తించారు. జిల్లాలో 62 మిల్లుల్లో రూ.243.55 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు గుర్తించారు. ఈ మిల్లులకు మొదట నోటీసులను జారీ చేశారు. వెంటనే సీఎంఆర్ కింద బియ్యాన్ని అందించాలని కోరారు. మిల్లుల్లో ధాన్యం లేకపోవడం మిల్లుల యజమానులు పట్టించుకోకపోవడం వల్ల సీఎంఆర్ కింద బియ్యాన్ని అందించలేదు. పలు దఫాలు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల ద్వారా తనిఖీలు చేసిన అధికారులు జిల్లాలోని 45 మిల్లుల యజమానులపై సీరియస్‌గా తీసుకున్నారు. కొన్ని మిల్లుల యజమానులపై క్రిమినల్ కేసులను నమోదు చేశారు. మరికొన్ని మిల్లుల యజమానులకు ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులను జారీ చేశారు. మిగతా మిల్లులకు కూడా నోటీసులు ఇవ్వడంతో పాటు నిర్ణీత సమయంలో బియ్యాన్ని అందించాలని కోరారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో పలు దఫాలుగా సమీక్ష

రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు మిల్లర్ల దగ్గర ఉండగా జిల్లాలో 243.55 కోట్లు రూపాయల విలువైన ధాన్యం పక్కదారి పట్టడంతో ఈ చర్యలకు ఉపక్రమించారు. ధాన్యం పక్కదారి పట్టిన విషయం తేలడంతో పలు దఫాలు కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. మిల్లర్ల యాజమాన్యాలతో మాట్లాడారు. డిఫాల్ట్ ఉన్న మిల్లుల వారు తప్పనిసరిగా ధాన్యానికి అనుగుణంగా బియ్యాన్ని అందించాలని కోరారు. వారి నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఈ చర్యలకు ఉపక్రమించారు. కొన్ని మిల్లులకు మొదట ఆర్ఆర్

మిగతా 8వ పేజీలో...

రాష్ట్రస్థాయి బాలబాలికల హాకీ జట్ల ఎంపిక



రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ఆర్మూర్‌రూరల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని మినీస్టేడియంలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొనే బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. బుధవారం ఎస్‌జీఎఫ్ అండర్-19 బాలురు, బాలికల ఎంపిక పోటీలు నిర్వహించారు. 35మంది బాలికలు, 40 బాలురు ఎంపిక పోటీలకు హాజరుకాగా వారిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తుది జట్టుకు ఎంపిక చేశామని జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సదమస్తు రమణ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల చివరి వారంలో నల్గొండ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్-19 హాకీ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దన్‌పాల్ సదాన్, జిల్లా హాకీ సంఘం కోశాధికారి పింజ సురేందర్, వ్యాయమ ఉపాధ్యాయులు నగేష్, చిన్నయ్య, గంగాధర్, సంతోష్‌రెడ్డి, మీన, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనకు కలిసి కృషి చేద్దాం



సభ్యత్వ నమోదును రశీదును అందజేస్తున్న టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు

ఆర్మూర్‌రూరల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులందరు సంఘటితంగా ఉండి ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేద్దామని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్‌కుమార్ అన్నారు. బుధవారం ఆర్మూర్ టీఎన్‌జీవోస్ యూనిట్ కార్యాలయంలో జరిగిన టీఎన్‌జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎన్‌జీవోఎస్ జిల్లా కార్యాలయంలో గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేశామని, ఉద్యోగుల సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. సమస్యలను విడతల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోఎస్ నూతన అధ్యక్షుడు నాశెట్టి సుమన్‌కుమార్‌ను, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోఎస్ కేంద్ర కా ర్యదర్శి పోల శ్రీనివాస్, కోశాధికారి దినేష్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, వెంకట్‌కిషన్, జాఫర్‌హుస్సెన్, హతిక్‌హుస్సెన్, ముఖ్య సలహాదారుడు ఆకుల ప్రసాద్, వనమల సుధాకర్, టీఎన్‌జీవోస్ ఆర్మూర్ అధ్యక్ష, కార్యదర్శులు శికారి రాజు, గోవర్ధన్‌స్వామి, కార్యనిర్వ హణ కార్యదర్శి శశికాంత్‌రెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

బోధన్‌రూరల్,నవంబరు20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో బుధవారం 108 అంబులెన్స్ వాహనాన్ని ఈఎంఆర్‌ఐ గ్రీన్ హెల్త్ రాష్ట్ర ఆడిట్ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం బోధన్ పట్టణంలోని రాకాసిపేట్‌లో ఉన్న 108 అంబులెన్స్ వాహనాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా అంబులెన్స్‌లోని పరికరాల నిర్వహణ, పనితీరు, మందుల నిల్వ నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరింత వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్‌వైజర్ శ్రీకాంత్, 108 సిబ్బంది వెంకటేష్, కేశవ్, తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోటగిరి,నవంబరు20(ఆంధ్రజ్యోతి):మండలంలోని కొడిచర్ల శివారులో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 18వ తేదిన సాయంత్రం 6 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు చెక్‌పోస్టుకు నిప్పంటించి దగ్ధం చేశారు. డోంగ్లీ మండలం లింబూర్ గ్రామానికి చెందిన అహ్మద్ పటేల్ అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు తహసీల్దార్ మల్లయ్య పేర్కొన్నారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సందీప్ తెలిపారు.

నాడు తండ్రి, నేడు కూతురు అనారోగ్యంతో మృతి



శిరీషా (ఫైల్)

నాగిరెడ్డిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రెండు నెలల క్రితం తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, అతని కూతురు ఇంటర్ చదువుతున్న విద్యార్థిని గత నాలుగైదు రోజుల క్రితం అనారోగ్యానికి గురి కాగా మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని గోపాల్‌పేట్ గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులుఏ తెలిపిన వివరాల ప్రకారం గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన ఎరుకల నారాయణ, మంజుల దంపతులకు ఇద్దరు కూతుర్లు కవిత, శిరీషాలు ఉన్నారు. ఎరుకల నారాయణది నిరుపేద కుటుంబం. తల్లి దండ్రులు కూలీనాలి పనులు చేస్తూ జీవనం సాగించేవారు. ఎరుకల నారాయణ అనారోగ్యం బారిన పడి రెండు నెలల క్రితం సెప్టెంబరు 5న మృతి చెందాడు. అతని చిన్న కూతురైన ఎరుకల శిరీషా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ సీఈసీ చదువుతోంది. ఎరుకల శిరీషాకు నాలుగైదు రోజుల క్రితంజ్వరం రాగా, స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సయ పొందింది. మంగళవారం రాత్రి ఇంటి వద్ద భోజనం చేసి పడుకునే సమయంలో ఆమె గుండెపోటుకు గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

మోసం చేశాడని పోలీసులకు యువతి ఫిర్యాదు

లింగంపేట, నవంబర్ 20 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలం నల్లమడుగు చిన్నతండాకు చెందిన మేగావత్ స్వరూప పెద్ద సంగారెడ్డిలో చదువుకునేదుకు వెళ్లి అక్కడ ఉప్పర్‌పల్లికి చెందిన రాథోడ్ గోపినాథ్‌తో పరిచయం ఏర్పడగా అతడు వివాహం చేసుకుని పిల్లాడు పుట్టిన తరువాత మోసం చేశాడని బుధవారం పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఏఎస్సై ప్రకాశ్ తెలిపాడు. సరూప చదువుకునేందుకు వెళ్లగా గోపినాథ్ పరిచయం చేసుకుని ఆమెను ప్రేమిస్తున్నాని పెండ్లి చేసుకుంటానని చెప్పి తన రూంలో ఉంచుకుని ఏడుపాయల వద్ద వివాహం చేసుకుని ఒక బాబు పుట్టిన తరువాత తనకు ఇప్పటికే పెండ్లి జరిగిందని చెప్పి స్వరూపను ఇంట్లోనుంచి గెంటి వేయగా ఆమె తల్లిగారి ఊరైన నల్లమడుగు చిన్నతాండకు వచ్చినట్లు తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాని తనను మోసంచేసిన గోపినాథ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్ల ఆయన తెలిపాడు.

కారు విక్రయిస్తానని డబ్బులు తీసుకుని మోసం

లింగంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి):మండలంలోని మోతె గ్రామానికి చెందిన బొద్దుల సాగర్‌ను మెదక్ జిల్లా బూ రుగుపల్లికి చెందిన సందీప్ మోసం చేసి తక్కువ ధరకు కారు విక్ర యిస్తానని మోసం రూ.లక్ష26వేలు తీసుకుని కారు ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని లింగంపేట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు ఏఎస్సై ప్రకాశ్ తెలిపారు. సాగర్‌కు గత కొంత కాలంగా సందీప్‌తో పరిచయం ఉందని సందీప్ హైదరాబాద్‌లోని కార్ల ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నానని బెలెనో కారు విక్రయానికి ఉందని రూ.3లక్షలకే విక్ర యిస్తున్నామని సాగర్‌కు తెలుపగా సాగర్ నేను కొనుగోలు చేస్తానని చెప్పి మూడు దఫాలుగా రూ.1లక్ష26వేలు ఫోన్ పే ద్వారా పంపించి నప్పటికి కారు తీసుకురావడం లేదని ప్రశ్నించగా బిక్కనూర్ వద్ద పోలీసులు పట్టుకున్నారని పలు మార్లు అబద్దాలు చెప్పాడని ఇప్పుడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడని అతనిపై కేసు నమోదు చేసి తనకు న్యాయం చేయాలని పిర్యాదు చేసినట్లు ఏఎస్సై తెలిపాడు.

సిద్ధాపూర్‌లో రైతుల ఆందోళన

- ఇసుక క్వారీ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు
- సమస్యను పరిష్కరించిన బోధన్ సబ్ కలెక్టర్



ఆందోళన చేస్తున్న రైతులు



సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

బోధన్‌రూరల్,నవంబరు20(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని సిద్ధాపూర్ ఇసుక పాయింట్ వద్ద రైతులు తమ పంట పొలాల నుండి ఇసుక ట్రాక్టర్లు వెళ్లడంతో నీటి సరఫరా చేసే పైపులు ధ్వంసం అవుతున్నాయని రైతులు ఆందోళన చేపట్టారు. మంజీర నది నుండి ఇసుక రవాణా చేస్తే ప్రాంతాల్లోని చుట్టు పక్కల రైతులు తమ వ్యవసాయ భూములకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని బుధవారం ఆందోళన చేపట్టారు. పంట పొలాలకు నీటి సరఫరా చేసే పైపులు ధ్వంసం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆందోళన వల్ల ఇసుక రవాణా ఉదయం నుండి సాయంత్రం వరకు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న బోధన్ సబ్ కలెక్టర్ సాయంత్రం బోధన్ తహసీల్దార్ విఠల్, సీఐ విజయ్ బాబులతో కలిసి సిద్ధాపూర్ ఇసుక పాయింట్‌ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం క్వారీని పరిశీలించారు. ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాక్టర్ల వే బిల్లులను పరిశీలించారు. ఇసుక ట్రాక్టర్ల వల్ల వ్యవసాయ నిమిత్తం సాగునీరు సరఫరా చేసే పైపులు ధ్వంసం అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకే ఇసుక రవాణా చేయాలన్నారు.

- రక్తదానం ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాడుపాడుతుంది

బోధన్‌రూరల్: రక్తదానం ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాడుపాడుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు బుస్సా ఆంజనేయులు అన్నారు. బుధవారం బోధన్ డివిజన్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సమావేశాన్ని పట్టణంలోని లయన్స్ క్లబ్ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో రక్తం అందక చాలా మంది చనిపోతున్నారని పేర్కొన్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసర పడుతుందన్నారు. దేశంలో ప్రతి రెండు సెకండ్‌లకు ఒకరికి రక్తం అవసరం పడుతుందన్నారు. రక్తదానంతో జీవితంలో ఇబ్బందులు వస్తాయని చాలా మంది భయపడతారని రక్తం ఇవ్వడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యల తలెత్తవన్నారు.ఈ యేడాది అత్యధికంగా 2569 యూనిట్ల రక్త సేకరణ చేశామన్నారు. అలాగే 1004 తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం అందించామని వారి చికిత్స అవసరమైన మందులను అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను మర్యాద పూర్వకంగా కలిసి ఈ సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను తెలిపారు. అనంతరం ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో బోధన్ డివిజన్ అధ్యక్షులు బసవేశ్వర్ రావు, జిల్లా కోశాధికారి కరిపె రవీందర్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు తోట రాజశేఖర్, కొడాలి కిషోర్, శ్రీనివాస రావు, రెడ్‌క్రాస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లీకేజీలు ఆగవు.. తాగునీటి సమస్య తీరదు!

- పైప్‌లైన్ లీకేజీతో తాగునీటి వృధా
- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- మెండోర మండల కేంద్రంలో ఘటన



మెండోరలో రోడ్డుపై పారుతున్న లీకేజీ నీరు

మెండోర, నవంబరు20(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో కాలనీలో తాగునీటి సమస్య ఎన్నో రోజుల నుంచి గ్రామ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీలకు భగీరథ నీరు ఉన్నట్టుండి ఆగిపోవడంతో తాగునీరు అందడంలేదనే విషయం తెలిసిందే. అయితే తాగునీటి విషయంలో మండల కేంద్రంలో గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇందుకు ఉదాహరణలు ఎన్నో ఉన్నాయని, గ్రామంలో కొంతకాలం తాగునీటి పైప్‌లైన్‌లు లీకేజీలు జరుగుతున్న మరమ్మతుకు దూరంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పైప్‌లైన్‌ల లీకేజీకి గురై నిరంత వృథాగా పారుతున్న పట్టించుకునే నాథుడే లేడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో మంచినీళ్ల బావి నుంచి పైప్‌లైన్ ద్వారా నీరు గ్రామంలోకి సరఫరా అయ్యే వాటర్‌ట్యాంకులోకి వెళ్ళే పైప్‌లైన్ నెల రోజులు నుంచి లీకేజీకి గురైన కానీ ఇటు వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడడం లేదని కానీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ నుంచి నెహ్రూ వరకు గాంధీ నుంచి మార్కెట్ ఎన్‌టీఆర్ విగ్రహం నుంచి సామెరుగు మైసమ్మ కాలనీ నుంచి హన్మాన్ మందిరం వచ్చే దారిలో సైతం నీటి సమస్య తీవ్రంగా ఉందని అటువంటి పైప్‌లైన్ లీకేజీల సమస్య పరిష్కారం అయితే నీటి సమస్య ఎందుకు తలెత్తుతుందని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏదీ ఏమైనా నివాసాలకు వచ్చే తాగునీటి వృధాగా పారడంతో అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తాగునీటి లీకేజీలపై నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పచ్చలనడ్కుడలో చెక్కులను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ముప్కాల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఇద్దరు బాధిత కుటుంబాలకు రూ.79వేలు మంజూరు చేయించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌కు, సీఎం రేవంత్‌రెడ్డికి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, శ్రీనివాస్, ప్రవీన్, బోంబాయి రాజ్, రణవీర్, గొల్ల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: మండలంలోని తడపాకల్ గ్రామంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరీ అయిన చెక్కులను కాంగ్రెస్ నా యకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. గ్రామానికి చెందిన ఆరెపల్లి ఆశన్నకు 57 వేలు, సుద్దాల ఆశన్నకు 25వేలు మంజూరీ కాగా చెక్కుల మంజూరీకి కృషి చేసిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జింక అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేల్పూర్:మండలం పచ్చలనడ్కుడ గ్రామంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను బుధవారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాల మోహన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డిల సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ నిధులు మంజూరయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ఆదుకోవడంలో ముందుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు అర్హులైన బడుగు, బలహీన వర్గాలకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగేశ్వర్, జల్ల భూమన్న, చక్రపాణి, గడ్డం నర్సయ్య, సదానందం, నెహ్రూ, భూమన్న, అల్లకొండ కృపాల్, గంగా భూమన్న, కుర్మ రాజేందర్, చేపూర్ మోహన్, హలీం, మండలం భోజన్న, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి:మండలంలోని నర్సాపూర్, కోనసముందర్, బషీరాబాద్ గ్రామాలలో బాదిత కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలెపు నర్సయ్య, కిషాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీన్‌తో కలిసి బుధవారం ఆయా గ్రామాలలో బాదితుల ఇండ్ల వెళ్లి పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో నర్సపూర్, కోనసముందర్, బషీరాబాద్ గ్మాఆల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు పోడేండ్ల సంజీవ్ యాదవ్, జైడి శ్రీనివాస్, శ్రీరాముల మురళి, కమ్మర్‌పల్లి మండల పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ గౌడ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు దర్పల్లి రాకేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కంచర్ల గ్రామంలో మహిళ హత్య కలకలం

- మృతురాలి మెడలో బంగారు పుస్తె తాడు మాయం
- చైన్‌స్నాచర్ల పనేనా అని అనుమానం?
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసు అధికారులు
- క్లూస్ టీం రాక



మృతురాలు సుగుణ

భిక్కనూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచర్ల గ్రామంలో మహిళ హత్య కలకలం రేపుతుంది. గ్రామ స్థులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాలేముల సుగుణ(54), సిద్దరాము లు భార్య భర్తలు. వీరికి కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉండగా వారందరికి వివాహం జరిగింది. కుమారుడు హైదరాబాద్‌లో ప్రైవేటు కంపెనీలో పని చేస్తూ అక్కడే ఉంటున్నాడు. వీరికున్న దాదాపు రెండున్నర ఎకరాల వ్యవ సాయ భూమిలో సుగుణ, సిద్దరాములు వరి పంటతో పాటుగా ఎక్కువగా కూరగాయల సాగు చేసి వాటిని విక్రం యిస్తూ జీవనం సాగి స్తున్నారు. ప్రతిరోజులాగానే వ్యవసాయబావి వద్దకు భార్యభర్తలు వెళ్లి భార్య పాలకూర కోస్తుండగా భర్త పాలకూర కట్టలు కట్టడానికి ఈత కోమ్మలు కోసుకురావడానికి వెళ్లాడు. వాటిని కోసుకుని వచ్చేసరికి భార్య సుగుణ కన్పించక పోవడంతో అటుఇటు వెతకగా కొద్ది దూరంలో తలపై తీవ్రగాయంతో రక్తస్రా వమై మృతి చెంది ఉంది. దీంతో ఒక్కసారిగా ఆందో ళనకు గురై గ్రామస్థులకు, హైదారాబాద్‌లో ఉన్న రాజుకు ఏడుస్తూ సమాచారం అందించాడు. వారు అక్కడికి చేరుకుని పోలీ సులకు సమాచారాన్ని అందజేయగా భిక్క నూరు సీఐ సంపత్ కుమార్, ఎస్సై సాయి కుమార్, సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.సంఘటన స్థలం వద్దకు క్లూస్ టీం చేరుకుని పరిసరాలలో వేలిముద్రలను సేకరించారు. కాగా గుర్తు తెలియని దుండగులు సుగుణ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును ఎత్తుకెళ్లెందుకు ప్రయత్నించగా ఆమె అడ్డుకోవడంతో పదు నైనా ఆయుధంతో తలపై దాడి చేసి పుస్తెల తాడును ఎత్తుకెళ్లారని, ఈ దాడిలో తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతిచెంది నట్లు గ్రామ స్థులు, పోలీసులు అనుమాని స్తున్నారు.కుమారుడి ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసుకుని మృతదే హాన్ని పోసుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తర లించినట్లు ఎస్సై తెలిపారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ పరిశీలించారు. హత్యకు కారకులనుని కఠినంగా శిక్షిం చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కుకునూర్ పాఠశాలలో

క్రీడాకారుల విజయోత్సవ సభ

వేల్పూర్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో బుధ వారం క్రీడాకారుల విజయోత్సవ సభ నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన వేల్పూర్ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పో టీలలో కుకునూర్ పాఠ శాలకు చెందిన క్రీడాకారులు అత్యధిక క్రీడా ప్రతిభను కన బరిచి షీల్డ్‌లు గెలుపొందినట్లు హెచ్‌ఎం హరి చరణ్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆరే గంగాధర్, మాజీసర్పంచ్ విజయ లింబాద్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

రామారెడ్డి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందినట్లు రామారెడ్డి ఎస్‌ఐ నరేష్ పేర్కొన్నారు. ఎస్‌ఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామానికి చెందిన బండ కింది నారాయణ (60) ఈనెల 12వ తేదిన వ్యవసాయ పొలానికి వెళుతుండగా ఇదే గ్రామానికి చెందిన లెంకల నారాయణ వ్యవసాయ పొలం వద్ద ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో తీవ్రంగా రక్తం పడుతుంటే గమనించిన కుటుంబ సభ్యులు, చుట్టూ పక్కల ప్రజలు చికిత్స నిమిత్తం కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా బుధవారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి భార్య రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

పాడి రైతులు పశువైద్యుల సూచనలు పాటించాలి

- జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జగన్నాథచారి



ముల్లంగిలో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

మాక్లూర్, నవంబరు20(ఆంధ్రజ్యోతి):పాడి రైతులు పశువైద్య సిబ్బంది ఇచ్చే పలు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జగన్నాథచారి అన్నారు. బుధవారం మండలంలోని ముల్లంగి గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గర్భకోశా వ్యాధి నివారణ కార్యక్ర మాన్ని బుధవారం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ జగన్నాథచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పెంపకంలో మేళకువలను పాడి రైతులు పాటించాలని సూచించారు.ఈసందర్భంగా ఎదకు రాని 20 పశువులకు గర్భకోశావ్యాధి చికిత్సలు, ఎదకు వచ్చి పశువులకు కృత్రి మ గర్భధారణ, దూడలకు ఉచిత నట్టల నివారణ మందులు, సాధారణ చికిత్సలు అందించారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గంగాధర్,సిబ్బంది, కల్యాణి, హైమద్‌పాషతో పాటు రైతులు పాల్గొన్నారు.

ఖత్తార్‌లో రాంపూర్ వాసి మృతి

- మృతదేహాన్ని రప్పించాలని కుటుంబ సభ్యుల వినతి



కోటపాటికి వినతిపత్రం అందజేస్తున్న మృతుడి కుటుంబసభ్యులు

ఆర్మూర్‌రూరల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గంట చిన్న ముత్తెన్న(56) వారం రోజుల క్రితం ఖత్తార్‌లో అనుమానస్పదంగా మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. గత 16ఏళ్లుగా వివిధ గల్ఫ్ దేశాలకు వెళ్ళి వచ్చిన చిన్న ముత్తెన్న ఏడాది క్రితం ఖత్తార్‌కు వెళ్ళి అక్కడ డ్రైవర్‌గా పని చేస్తున్నాడని, ఈ క్రమంలో యాజమానితో గొడవ జరగగా విధులకు దూరంగా ఉన్నారన్నారు.చిన్నముత్తెన్న అనుమానస్పదంగామృతి చెందినట్లు కు టుంబసభ్యులు పేర్కొన్నారు. బుధవారం ఆర్మూర్ పట్టణంలో ప్రవాస భారతీయులు, హక్కులు సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సిం హ నాయుడును కలిసి మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.ఖత్తార్‌లోని తెలంగాణ గల్ఫ్ సమితి ప్రతినిధి శంకర్‌గౌడ్‌ను ఫోన్‌లో సంప్రదించిన కోటపాటి చిన్న ముత్తెన్న మృతదేహాన్నిస్వదేశానికి పంపడానికి ఏర్పాట్లు చేయాలని కోరారు.

డాటా ఎంట్రీ ఆపరేటర్‌లకు శిక్షణ

ముప్కాల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ముప్కాల్, బాల్కొండ మండలాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్‌లకు అవగాహన కల్పించారు. ఇప్పటి వరకు చేసిన సర్వేను ఆన్‌లైన్‌లో పొందుపర్చేందుకు అవగాహన శిక్షణ ఇచ్చినట్టు ఎంపీడీవోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ఎండి.గౌస్‌మోహినొద్దిన్, విజయభాస్కర్, మండల అధికారులు, ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

- కుటుంబ సర్వే డాటా ఎంట్రీ ఆపరేటర్‌లకు శిక్షణ

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటాను కంప్యూటరీకరణ (ఆన్‌లైన్ ఎంట్రీ) చేయడానికి నియమించబడిన కంప్యూటర్ ఆపరేటర్లకు బుధవారం మండల కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజా శ్రీనివాస్ తగు శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ అం జనేయులు, ఎంఈవో ఆంధ్రయ్య, ఏపీఎం కుంట గంగారెడ్డి, ఎంపీవో వదాశివ్, ఏపీవో విద్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల విద్యార్థినికి బాలరత్న పురస్కారం

ఏర్గట్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన నూనె శ్రీనిధికి బాలరత్న పురస్కారం లభించింది. ఇట్టి పురస్కారాన్ని మంగళవారం పురస్కార సభలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్టర్ ఆచార్య గౌరి శంకర్, విజయబాబు చేతుల మీదుగా బాలరత్న పురస్కారం అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి తెలిపారు. విద్యార్థిని శ్రీనిధి కరాటే లో చక్కని ప్రతిభ చూపడమే కాక బ్లాక్ బెల్ట్ సాధించడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండితుడు ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను తనిఖీ చేసిన తహసీల్దార్

ఆర్మూర్‌రూరల్, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం తహసీల్దార్ రమేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఏలాంటి తప్పులు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని ఎన్యు మారేటర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజలింగం, ఆర్‌ఐ రఫిక్, కారోబార్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి'

బోధన్‌రూరల్,నవంబరు20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్‌లో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం ఉపాధ్యాయుల బోధన తీరును మండల విద్యాధికారి నాగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు అర్థమయ్యేలా బోధించాలని, విద్యార్థులను ఉత్తములు, ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. బోధన తీరును పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఎస్‌ఏఎస్ పరీక్ష పేపర్లను పరిశీలించడం జరిగిందని, ఎస్‌ఏఎస్ పరీక్షకు 6, 9వ తరగతి విద్యార్థులను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరీఫొద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం లారీ నుంచి బస్తాను విక్రయించిన లారీ డ్రైవర్

లింగంపేట, నవంబర్ 20 (ఆంధ్రజ్యోతి) : రైతులు ధాన్యం లోడ్ చేసిన తరువాత రైస్‌మిల్లులలో తక్కువ వస్తున్నాయంటూ రైస్‌మిల్లుల యజమానులు రైతుల నుంచి కోత విధిస్తున్నారు. అసలు విషయం తెలిస్తే ఆశ్చర్యపోవల్సిందే? లారి డ్రైవర్లు చేసే దొంగపనికి రైతులు నష్టపోతున్నారన్న సంఘటన లింగంపేట మండల కేంద్రంలో వెలుగు చూసింది. లింగంపేట మండలంలోని భవానిపేట నుంచి లారి నంబర్ కేఏ 27ఏ 0649 నంబరు గల లారిలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తీసుకుని వస్తుండగా లింగంపేట మండల కేంద్రంలోని ఒక చిల్లర వ్యాపారికి ధాన్యంలోడుతో వచ్చిన లారి, లారిలో నుంచి ఒక బ్యాగును తీసి విక్రయించాడు. అది చూసిన రైతులు లారి డ్రైవరును పట్టుకుని డ్రైవరును, వ్యాపారిని పట్టుకుని సొసైటీ సీఈవోకు అప్పగించగా అతడు పట్టించుకోకుండా లారిని పంపించాడని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. లారి డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కొత్త చట్టాలపై శిక్షణ



డిచ్‌పల్లి 7వ బెటాలియన్‌లో మార్చ్‌పాస్ట్ నిర్వహిస్తున్న శిక్షణ పోలీసులు

శిక్షణ పొందుతున్న వారిలో డిగ్రీ 278, బీటెక్ 33, పీజీ 34, ఇంటర్ 115, బీ ఫార్మసీ 2 అభ్యర్థులు

డిచ్‌పల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గత 8 నెలలుగా కఠోరమైన శిక్షణ పూర్తి చేసుకొని క్షేత్ర స్థాయిలో మారిన నేరాలకు అనుగుణంగా పోలీసు విధుల ఆధారంగా నూతన కానిస్టేబుళ్ల శిక్షణలో మార్పులు చేపట్టారు. వచ్చే నెలలో నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి 7వ పోలీసు బెటాలియన్‌లో 472 మంది శిక్షణ పూర్తి చేసుకోనున్నారు. శిక్షణ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి పోలీసు ఉన్నతాధికారులను పాసింగ్ ఔట్ కార్యక్రమానికి తీసుకురావడానికి బెటాలియన్ పోలీసు అధికారులు ముమ్మర కసరత్తులు చేస్తున్నారు. బెటాలియన్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న జవాన్లలో డిగ్రీ పూర్తి చేసిన వారు 278, బీటెక్ చదివిన వారు 33, బీ ఫార్మసీ ఇద్దరు. ఇంటర్ 115 మంది, పీజీ 34, డిప్లోమా 9 మంది చదివిన అభ్యర్థులు ఉన్నారు. అంతే గాకుండా రాష్ట్రంలోని జయ శంకర్ భూపాలపల్లి, కరీంనగర్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కానిస్టేబుల్ అభ్యర్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారు. 9 నెలల పాటు ఇండోర్, ఔట్‌డోర్ శిక్షణతో పాటు ఏకే 47, ఎస్ఎల్ఆర్ వెపన్ ఫైరింగ్, కార్బన్, డిఫరెంట్ గన్స్ గ్రానైట్, పిస్టల్, శిక్షణ కార్యక్రమాలను ఆర్ఎస్సై సుమిత్, ప్రత్యేక చొరవతో ప్రత్యేక శిక్షణ కొనసాగిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా పరుగు పందెం, రన్నింగ్, ఫిజికల్ ఫిట్‌నెస్, ప్రతికూల పరిస్థితుల్లో తాళ్ల సహాయంతో ఇతర ప్రాంతాలకు పాకుతూ వెళ్లడం ఇనుప కంచె కింది నుంచి ప్రాణాలకు తెగించి శత్రువులను అంతమొందించేందుకు తీసుకోవాల్సిన తర్ఫీదులు ఇచ్చారు. ప్రతీ జవాన్‌కు బీవోపీఎస్ శిక్షణలు పూర్తిగా ఇచ్చామని ఆయన చెప్పారు. ఈ ట్రైనింగ్‌లో ఆత్మరక్షణకు కరాటే, యోగా, ఎయిరో బిక్స్ పర్సనల్ డెవలప్‌మెంట్ తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్‌లతో చెప్పించడం జరిగింది. శిక్షణ సమ యంలో 36 మంది ఔట్‌డోర్ 6 గురు ఇండోర్, శిక్షణల కోసం శిక్షణ ఇచ్చారు. నూతన సవాళ్లకు అనుగుణంగా జవాన్లకు కావాల్సిన తర్ఫీదులను ఇచ్చినట్లు ఆర్ఎస్సై ట్రైనింగ్ ఆఫీసర్ సుమిత్ తెలిపారు. ఏడో పోలీసు బెటాలియన్‌లో ఇప్పటి వరకు వేలాది మంది జవాన్లకు శిక్షణలు ఇచ్చి వారిని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. శిక్షణ కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను బెటాలియన్‌లో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం శిక్షణ జవాన్లకు ఎంతో ఉపయోగకరంగా మారింది.

శిక్షణను పరిశీలించిన పోలీసు ఉన్నతాధికారులు

శిక్షణ పొందుతున్న పోలీసుల తర్ఫీదులను ప్రత్యేకంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు ఏడీజీ సంజయ్ కుమార్ జైన్, డీఐజీ సిద్దిఖీ, బెటాలియన్ కమాండెంట్‌గా ఇది వరకు పని చేసిన ఐపీఎస్ రోహిని ప్రియదర్శిని, ప్రస్తుత ఇన్‌చార్జ్ కమాండెంట్ సురేశ్‌లు జవాన్లకు కావాల్సిన శిక్షణ వివరాలను తెలియజేశారు.









చట్టాలపై శిక్షణ ఇస్తున్న అధికారులు



శిక్షణ పొందుతున్న పోలీసులు

భక్తి



ఉమ్మెడలో గోదావరి నదిలో హారతి ఇస్తున్న మంగి రాములు మహరాజ్

గోదావరికి మహా గంగా హారతి

నందిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమ్మెడ పాత గ్రామం శివారులో ఉన్న గోదావరి నదిలో ఘనంగా మహా గంగా హారతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఉమా మహేశ్వర ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో గోదావరి నదిలో ముందుగా బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసంలో భాగంగా బాసర గోదావరి నదిలో గంగా హారతి జరిగిన తరువాత ఉమ్మెడ శివారులోని బ్రిడ్జి వద్ద మహా గంగా హారతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమా మహేశ్వర ఆలయం నీటిలో మునగడంతో గోదావరి నది ఒడ్డున పూజలు చేశారు. అనంతరం బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య కేదారేశ్వర ఆశ్రమం వ్యవస్థాపకులు మంగి రాములు మహరాజ్ గోదావరి నదికి మహా హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా భక్తులు భక్తి పాటలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాముడ పోశెట్టి, మాజీ ఎంపీటీసీ సభ్యులు మక్కూర్ మనోజ్ రావు, దూడ వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

ముగిసిన వేదాంత విజ్ఞాన మహాసభలు

డొంకేశ్వర్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండల కేంద్రంలో రాజుల హన్మాన్ ఆలయం వద్ద మూడు రోజుల పాటు సాగిన సాధు సమ్మేళనం బుధవారం ముగిసింది. నవంబరు 18వ తేదీ నుంచి మొదలైన సాధు సమ్మేళనం ఎంతో భక్తిశ్రద్ధలతో వేదాంత విజ్ఞాన మహాసభల విశ్వ కల్యాణ మహాయాగం సాగింది. ఈ యాగానికి జిల్లా నలుమూలల నుంచి 15 మంది సాధువులు హాజరయ్యారు. ఆలయం వద్ద మూడు రోజులు ప్రత్యేక పూజలు, యజ్ఞం, అభిషేకాలు నిర్వహించారు. మూడో రోజు కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్, మల్లారం ఆశ్రమ వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్, కృష్ణానందస్వామితో పాటు వివిధ స్వాములు హాజరై భక్తులకు దైవ సందేశం ఇచ్చి భక్తి సన్మార్గం గురించి భక్తులకు వివరించారు. రాజుల హన్మాన్ సదానందస్వామి ఎంతో పట్టుదలతో నిర్వహించిన విశ్వ కల్యాణ మహాయాగానికి వందలాది మంది భక్తులు వచ్చి సాధువుల ఆశీస్సులు పొందారు. హాజరైన భక్తులకు బుధవారం భోజనాలను ఏర్పాటు చేశారు.

ప్రారంభమైన కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలు



సంతతాభిషేకం, క్షీరాభిషేకం చేస్తున్న ఆలయ ఈవో ప్రభు రామచంద్ర

రామారెడ్డి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా విశేష పూజలందుకుంటున్న శ్రీకాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు బుధవారం నుంచి ఐదు రోజుల పాటు జరగనున్నాయి. కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గం ఇసన్నపల్లి - రామారెడ్డి మండల కేంద్రం మధ్య వెలిసిన దక్షిణ కాశీగా భారతదేశంలోనే ఈ ఆలయానికి విశిష్ఠత ఉంది. గతంలో ఇసన్నపల్లి - రామారెడ్డి రెండు గ్రామాల మధ్య వెలిసింది. ప్రతీ సంవత్సరం ఆరు రోజులు కాలభైరవుని జన్మదినోత్సవాలు జరగనున్నాయి.

యమ డేంజర్

- రోడ్డు విస్తరణలో మారని కల్వర్టులు
- ఆదమరిస్తే ప్రాణాలు గాలిలోకే..
- రెండు ప్రమాదాల్లో ముగ్గురి మృతి
- ప్రమాద సూచికలు లేక తరచూ ప్రమాదాలు

నందిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): డేంజర్.. యమ డేంజర్. రోడ్డు విస్తరణలో మారని కల్వర్టులు. అదమరిచిన వాహనదారుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇప్పటి వరకు రెండు ప్రమాదాలు జరుగగా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కొందరు క్షతగాత్రులు చికిత్స అనంతరం అవిటి వారైనారు. అయినా అధికారులు, ప్రజా ప్రతిని ధులు పట్టించుకోవడం లేదు. ఇంకెన్ని ప్రమా దాలు జరిగితే చూస్తు ఉంటారోనని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో నందిపేట-నిజామాబాద్ రోడ్డు విస్తరణ పనులు జరిగాయి. రోడ్డు పనులు దక్కిం చుకున్న కాంట్రాక్టర్ రోడ్డు వెడల్పు పనులు చేశారే గాని అక్కడక్కడ ఉన్న కల్వర్టులను వెడల్పుగా చేయలేకపోయారు. కనీసం అక్కడ కల్వర్టులు చిన్నవిగా ఉన్నవని సూచిక బోర్డులు పెట్టలేకపోయారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పుగా ఉందనే భావనతో వెళ్లిన వారి ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇప్పటి వరకు రెండు ప్రమాదాలు జరుగగా తల్వేద శిశుకుమార్(17), కొండి శశాంత్(17) అక్కడి కక్కడే మృతి చెందారు. అనంతరం జరిగిన మరో ప్రమాదంలో ఏలేటి అనిత(28) అక్కడే మృతి చెందగా భర్త ఏలేటి భూమేశ్వర్, కూతురు శ్రీనిజ, కొడుకు ఈశ్వర్‌లు గాయాలతో బట పడ్డారు. ఇలా ప్రమాదాలు జరుగుతూ ఉన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్లు కల్వర్టు విస్తరణ పనులు చేపట్టకపోవడం గమనార్హం. ఇంత జరిగినా ఆర్ అండ్ బీ అధికా రులు వారికి నోటీసులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఈ రోడ్డుపై నిత్యం వందలాది వాహనాలు వస్తూ పోతుంటాయి. ఎక్కువ శాతం విద్యార్థులే ప్రయా ణిస్తారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టుల విస్తరణ పనులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకులు



ప్రమాదంలో నుజ్జునుజ్జైన కారు



ఇరుకుగా ఉన్న కల్వర్టు

రెండు కల్వర్టులు వెడల్పు చేయాలి

• ఎం గంగాగౌడ్, మారంపల్లి

మండలంలోని పలుగుట్ట సమీపంలో అలాగే రైతు ఫారం-విజయనగర్ మధ్య ఉన్న కల్వర్టులు వెడల్పు చేయాలి. ప్రస్తుతానికి సూచిక బోర్డులు పెట్టాలి. మృతులకు పరిహారం చెల్లించాలి. మరిన్ని ప్రమాదాలు జరుగకుండా పనులు వేగిరమే చేయాలి. రోడ్డు విస్తరణ పనులతో పాటు కల్వర్టులు చేస్తే ముగ్గురు ప్రాణాలు గాలిలో కలిసుండేవి కావు. అక్కడ డేంజర్ జోన్‌గా ప్రకటించాలి.

అవెన్యూ ప్లాంటేషన్‌తో గ్రామాలకు అందాలు



వెలగనూరు గ్రామానికి వెళ్లే పాదాచారులనకను విందు చేస్తున్న పచ్చని చెట్లు

- చూడముచ్చటగా ఉన్న రోడ్లు, ఇరు పక్కల పచ్చని చెట్లు
- ఉపాధిహామీ పథకం కింద రెండేళ్ల పాటు చెట్ల నిర్వహణ
- ఏపుగా పెరిగిన చెట్లతో ప్రజలకు కనువిందు

నిజాంసాగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం కింద నాటిన అవెన్యూ ప్లాంటేషన్‌లు ఏపుగా పెరిగి ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. 2021-2022 ఆర్థిక సంవత్సరంలో ప్రతీ గ్రామ పంచాయతీ రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ కిందట రోడ్డుకు ఇరువైపులా నీడనిచ్చే వివిధ రకాల చెట్లను నాటారు. నాలుగేళ్ల కిందట నాటిన మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డు వెంట వెళ్లే ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. 2021-22 సంవత్సరంలో ఉమ్మడి నిజాంసాగర్ మండలంలోని 27 గ్రామ పంచాయతీల రహదారుల వెంట లక్షలు వెచ్చించి అవెన్యూ ప్లాంటేషన్ నాటారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు వెళ్లే ప్రధాన రహదారుల వెంట నాలుగేళ్లుగా పెరిగిన మొక్కలు ప్రజలకు నీడ నివ్వడమే కాకుండా చూపరులను కనువిందు చేస్తూ ఉండటంతో రహదారుల వెంట వెళ్లే పాదాచారులకు కనువిందు చేయడంతో పాదాచారులు అవెన్యూ ప్లాంటేషన్ చెట్ల కిందన కూర్చుండి సేదతీరుతున్నారు. రెండు సంవత్సరాల పాటు ఉపాధిహామీ కింద ఈ చెట్ల నిర్వహణ కోసం గ్రామ పంచాయతీ ఖాతాలో కూలీలకు డబ్బులను వేసి చెల్లింపులను చేశారు. మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో అవెన్యూ ప్లాంటేషన్ చేసినప్పటికీ గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శుల నిర్లక్ష్య వైఖరి వల్ల 13 గ్రామ పంచాయతీల రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు కనుమరుగవడం విశేషం. తెలంగాణ ప్రభుత్వం అవెన్యూ ప్లాంటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపి అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు ససేమిరా అన్నట్లుగా వ్యవహరించడంతో 13 గ్రామ పంచాయతీల రహదారుల వెంట నాటిన అవెన్యూ ప్లాంటేషన్ కంటికి కనపడకుండా పోవడం సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అవెన్యూ ప్లాంటేషన్ కిందట నాటిన మొక్కలు ఏపుగా పెరిగినప్పటికీ కొందరు రోడ్డు వెంట భూముల వారు ఇష్టానుసారంగా మొక్కలను నరికిన దాఖాలాలు కనబడటంతో అధికారులు ఏ ఒక్కరికపై కేసు నమోదు చేయకపోవడం విశేషం. ఉమ్మడి మండలంలో వెలగనూర్ మంగళూరు, ఘలిపూర్, సంగీతం, తెలగాపూర్ గ్రామ రహదారుల వెంట అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు లేకుండా పోయాయి. ఇదిలా ఉండగా గ్రామాల్లో వన నర్సరీలు ఉన్నప్పటికీ నర్సరీలో ఏ ఒక్క మొక్క కూడా లేకుండా పోయాయి. గ్రామాల రహదారుల వెంట పచ్చదనంగా చెట్లు ఉన్నప్పటికీ ప్రత్యేకపాలన వల్ల ఉపాధిహామీ పథకం కింద వీటిని నిర్వహణను మరిచిపోయారు. ప్రత్యేక పాలనలతో గ్రామాల్లో పారిశుధ్యం లోపించినా పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తూ ఉన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ పారిశుధ్యం ప్లాంటేషన్ల పట్ల పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో పచ్చని పైర్లు కనువిందు చేయడమే కాకుండా అవెన్యూ ప్లాంటేషన్ ప్రజలకు కనువిందు చేయడమే కాకుండా గ్రామాల అందాలను అవెన్యూప్లాంటేషన్ నిరూపించడం గమనార్హం. అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధి అవెన్యూ ప్లాంటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి అవెన్యూ ప్లాంటేషన్ తిరిగి నాటించి గ్రామాలను ఆహ్లాదకరంగా ఉండే విధంగా ఉండే విధంగా చర్యలు చేపట్టావలసిన అవసరం ఎంతైనా ఉంది.



వెలగనూరు రహదారి వెంట కనువిందు చేస్తున్న అవెన్యూ ప్లాంటేషన్

అభివృద్ధి పథంలో రాష్ట్రం

(ఐదో పేజీ తరువాయి)

ప్రయాణాన్ని వినియోగించుకున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంచడం ద్వారా రోగులకు మేలు జరుగుతుందన్నారు. గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 75.8 కోట్ల రూపాయలను సబ్సిడీగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను చేపట్టి ఇప్పటి వరకు 3.25లక్షల మెట్రిక్ టన్నుల వరకు సేకరించామన్నారు. ధాన్యం కొనుగోలుతో పాటు రైతుల ఖాతాల్లో వెంట వెంటనే డబ్బులను జమ చేస్తున్నామన్నారు. బోనస్ కూడా అందిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టి ఇప్పటి వరకు 85 శాతం వరకు పూర్తి చేశామని మిగతాది పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమీషనర్ దిలీప్‌కుమార్, ఆర్‌డిఓలు రాజేంద్రప్రసాద్, రాజేందర్, డిపిఆర్‌వో పద్మశ్రీ, మునిపల్లి సాయిరెడ్డితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

ధాన్యం పక్కదారి పట్టించిన మిల్లర్లపై చర్యలు!

(ఐదో పేజీ తరువాయి)

యాక్ట్ కింద నోటీసులు జారీ చేశారు. చివరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొని ధాన్యం పక్కదారి పట్టిన విషయంపై చర్చించారు. డిఫాల్ట్ ఉన్న అన్ని మిల్లులపై చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి మంత్రి కోరడంతో ఈ నోటీసులను జారీ చేశారు. ప్రభుత్వ బకాయిలను వసూలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. భారీ ఎత్తున ధాన్యం పక్కదారి పట్టడం వల్ల ప్రభుత్వానికి ఎక్కువ మొత్తంలో నష్టం రావడంతో రాష్ట్రమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పలు దఫాలు సమీక్షించి ఆదేశాలు ఇవ్వడంతో ఈ చర్యలను చేపట్టారు. జిల్లాలో నోటీసులను జారీ చేసిన అధికారులు డిఫాల్ట్ మిల్లర్లకు ఈ సీజన్‌లో ధాన్యం కూడా కేటాయించడం లేదు. అధికారులు ఆర్ఆర్ యాక్ట్ కింద నోటీసులను జారీ చేయడంతో డిఫాల్ట్ మిల్లుల యజమానులు తీసుకున్న ధాన్యానికి అనుగుణంగా నిల్వలను చూపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. కొంత మంది మిల్లర్లు బియ్యాన్ని అందించేందుకు సిద్ధమవుతుండగా మరికొంత మంది డబ్బులు చెల్లించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. అధికారుల నుంచి ఒత్తిళ్లు పెరగడం ప్రజాప్రతినిధులు కూడా సహకరించకపోవడంతో మిల్లర్లు చెల్లింపులకు సిద్ధమవుతున్నారు.

చెల్లింపులకు సహకరించని మిల్లర్లు

జిల్లాలో భారీ ఎత్తున ధాన్యం పక్కదారి పట్టగా అప్పుడు పనిచేసిన అధికారులను విధుల నుంచి తప్పించారు. కొత్త అధికారులను నియమించారు. అయితే అధికారులతపై వసూళ్లకు ఒత్తిళ్ల పెరగడం.. మిల్లర్లు సహకరించకపోవడం వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం కేటాయింపు సమయంలో అప్పుడున్న అధికారులు, ప్రజాప్రతినిధులతో ఉన్న సంబంధాల వల్ల ఎక్కువ మొత్తంలో కేటాయింపులు చేశారు. ప్రభుత్వం, ఉన్నతాధికారుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మేరకు రికవరీ కోసం ప్రయత్నాలను చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఎవరైనా బియ్యాన్ని అందించకుంటే ఆర్ఆర్ యాక్ట్ కింద చర్యలను తీసుకోవడంతో పాటు ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉందని వారు తెలిపారు.

సకాలంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

జక్రాన్‌పల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. బుధవారం మండలంలోని పడకల్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు వివరాలను అడిగితెలుసుకున్నారు. సన్నరకం ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో వెంటనే సన్నధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వివరాలు ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ ఎంట్రీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ధాన్యం కొనుగోలు నిర్లక్ష్యం చేయవద్దన్నారు.. ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ కిరణ్మయి. వ్యవసాయాధికారిణి దేవిక, విండో కార్యదర్శి తిరుపతిరెడ్డి, పంచాయతీ ఏఈవో సుభాష్య ఉన్నారు.

నగర మేయర్ భర్త శేఖర్‌కు పరామర్శ

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగర మేయర్ దండు నీతూకిరణ్ భర్త శేఖర్‌ను రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించారు. ఇటీవల దండు శేఖర్‌పై షేక్ రసూల్ సుత్తితో దాడి చేయడంతో ఆసుపత్రి పాలయ్యాడు. బుధవారం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శేఖర్‌ను పరామర్శించి మేయర్ దండు నీతూకిరణ్‌ను ఓదార్చారు. డాక్టర్లను శేఖర్ ఆరోగ్యంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేఖర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దాడి వెనుక ఎవరున్నా వదిలివేయవద్దని పోలీసులను కోరారు.

దండు శేఖర్‌ను ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి):రెండు రోజుల క్రితం నగర మేయర్ దండు నీతూకిరణ్ భర్త దండు శేఖర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బుధవారం దండు శేఖర్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో సరైందికాదని అన్నారు. అనంతరం నీతూకిరణ్‌తో మాట్లాడి ధైర్యం చెప్పారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ వారోత్సవాలు నగరంలోని చంద్రశేఖర్ కాలనీలోగల ప్రాంతీయ గ్రంథాలయంలో బుధవారం ముగిశాయి. రిటైర్డ్ పోలీస్ అధికారి జీవన్‌రావు, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి వారోత్సవాల్లో నిర్వహించిన పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా వారోత్సవాల్లో భాగంగా నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీలో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథ పాలకులు మధు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాపాలన కళాయాత్రను విజయవంతం చేయాలి

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కళాయాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పిలుపునిచ్చారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం డిసెంబర్ 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, మేజర్ గ్రామ పంచాయతీలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనుందని ఆయన తెలిపారు. సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాయాత్ర ప్రదర్శన కోసం వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ, బ్యానర్లతో సిద్ధం చేయగా సమీకృత కలెక్టరేట్‌లో బుధవారం కలెక్టర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈనెల 19 నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజా విజయోత్సవాలు జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థ, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీలు, అన్ని మండలాల్లో, ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, మహాలక్ష్మి, ఇందిర మహిళాశక్తి, గృహజ్యోతి, రైతు రుణమాఫీ,



జెండా ఊపి కళాయాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్

ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీరోజు మున్సిపాలిటీలలో ఆయా వార్డులు, మండల పరిధిలోని మూడు గ్రామాల్లో 12 మంది సభ్యులతో కూడిన కళాబృందం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో ఎస్.పద్మశ్రీ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాల్గొన్నారు.

అబద్ధాలకు మారుపేరు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

● మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలకు మారుపేరుగా మారారని, వరంగల్‌లో కాంగ్రెస్ చేపట్టింది విజయోత్సవ సభ కాదని విషాద సభ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోని పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాననడం చూస్తుంటే తెలంగాణను మళ్లీ ఆంధ్రాలో కలిపే కుట్ర జరుగుతుందనే అనుమానం కలుగుతుందన్నారు. కేసీఆర్ అంటే మొక్క కాదని.. మహా వృక్షం అని అన్నారు. కేసీఆర్‌ను ముట్టుకుంటే తెలంగాణ అగ్నిగుండంలా మారుతుందన్నారు. కేసీఆర్ పోరాటం లేకుంటే తెలంగాణ పదం ఉండేది కాదన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లాలోనే ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నగర మేయర్ భర్త శేఖర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నగర



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

అధ్యక్షుడు సిర్పరాజు తదితరులు పాల్గొన్నారు.

దండు శేఖర్‌ను పరామర్శించిన జీవన్‌రెడ్డి

నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నగర మేయర్ దండు నీతూకిరణ్ భర్త దండు శేఖర్‌ను ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరామర్శించారు. దండు శేఖర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని జీవన్‌రెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): బాసర గోదావరి నదిలో పడి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న వేణు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ బుధవారం పరామర్శించారు. నగరంలోని న్యాల్‌కల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న అనురాధ కుటుంబంను కలిసి అండగా ఉంటామని తెలిపారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ధన్‌పాల్ లక్ష్మిబాయి - విఠల్‌గుప్త చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. వడ్డీ వ్యాపారుల వేధింపుల వల్ల బాధితులు కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ సుక్క మధు, నాయకులు ప్రభాకర్, మల్లేష్, ఆనంద్, భాస్కర్ పాల్గొన్నారు.

రాజు మరణం తీరనిలోటు..

నగరంలోని 17వ డివిజన్ కార్పొరేటర్ మాయావార్ సవిత భర్త రాజు అనారోగ్యంతో చనిపోవడం పార్టీకి తీరనిలోటని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ అన్నారు. గౌతంనగర్‌లోని రాజు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. వారికి అండగా ఉంటామని తెలిపారు.

ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మిక సంఘాలపై ఆంక్షలను ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ డిపో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు విధించిందని అన్నారు. సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు కటారి రాములు, ఆటో యూనియన్ జిల్లా నాయకుడు పండరి బుజ్జి, విట్టల్, ఉదయ్, విజయ్, ఆర్టీసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడికి ఇవ్వాల్సిన బకాయి వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడిల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనాలను ఇవ్వడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. మినీ అంగన్‌వాడి కేంద్రాల్లో ఆయాలను నియమించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దేవగంగు, స్వర్ణ, చంద్రకళ, వాణి, యమున, జ్యోతి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు కొనుగోలు కేంద్రాలు లేక నష్టపోయిన రైతులు

● ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వం ముందుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు నష్టపోయారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఆయన బుధవారం మీడియాకు ప్రకటనను విడుదల చేశారు. ఎన్నికల సమయంలో ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్‌ను ఇస్తామని ప్రకటించారని అన్నారు. ఇప్పటి వరకు కొనుగోలే ఆలస్యం చేశారని అన్నారు. ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత మాట మార్చారని ఆయన ఆరోపించారు. సన్నరకాలకే బోనస్ ఇస్తామని చెబుతున్నారని అన్నారు. నెలరోజుల పాటు కొనుగోళ్లను ప్రారంభించకపోవడం వల్ల రైతులు ప్రైవేటుకు అమ్మకాలు చేశారని అన్నారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష ఫీజు చెల్లించాలి

నిజామాబాద్ అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): డ్రాయింగ్ మరియు టైలరింగ్, ఎంబ్రాయిడరీలలో లోయర్, హైయ్యర్ గ్రేడ్‌లలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష జనవరి 2025లో నిర్వహించనున్న దృష్ట్యా 7వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన అర్హులైన వారు డిసెంబర్ 3వ తేదీలోపు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించాలని డిఈవో అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్ గ్రేడ్ పరీక్షకు సమానమైన ఉత్తీర్ణత సాధించిన వారు సంబంధిత ట్రేడ్‌లలో హైయ్యర్‌గ్రేడ్ పరీక్షకు హాజరుకావడానికి అర్హులని ఆసక్తిగలవారు బిఎస్ఈ.తెలంగాణ.జివోవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని డౌన్‌లోడ్ చేసిన వెబ్ అప్లికేషన్‌ను జిల్లా విద్యాశాఖ కార్యాలయం నూతన కలెక్టరేట్‌లోని రూం నెంబర్ 103లో అందజేయాలన్నారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్‌కు రూ.100, హైయ్యర్ గ్రేడ్‌కు రూ.150, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్‌కు రూ.150, హైయ్యర్ గ్రేడ్‌కు రూ.200లు డిసెంబర్ 3లోగా ఎలాంటి అపరాద రుసుము లేకుండా చెల్లించవచ్చన్నారు. రూ.50 అపరాద రుసుముతో డిసెంబర్ 10వ తేదీలోపు, రూ.75 అపరాద రుసుముతో డిసెంబర్ 17లోపు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని అన్నారు.

అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టుల అభ్యర్థుల ప్రదర్శన

జిల్లాలో కెజిబివిలలో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరించి ఈనెల 21న జిల్లా విద్యాశాఖ కార్యాలయం సమగ్ర శిక్షా కార్యాలయం నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని డిఈవో తెలిపారు. కావున అభ్యర్థులు తమ వివరాలను సరిచూసుకొని ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 21, 22 తేదీలలో సమగ్ర శిక్షా జిల్లా కార్యాలయం, నూతన కలెక్టరేట్ రూం నెంబర్ 117లో రాతపూర్వకంగా సమర్పించాలని ఆయన తెలిపారు.

సెలవుల్లో ఎక్సైజ్ సూపరింటెండెంట్

సుభాష్‌నగర్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి వ్యక్తిగత సెలవులపై వెళ్లారు. నెలరోజుల పాటు వ్యక్తిగత సెలవులపై వెళ్లడంతో ఏఈఎస్ నాయక్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పచెప్పారు. ఈనెల 20 నుంచి వచ్చేనెల 20వ తేదీ వరకు మల్లారెడ్డి సెలవుల్లో ఉండనున్నారు.



బహుమతులను అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి

బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడాలి

నిజామాబాద్ లీగల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయాధికారి సునీత కుంచాల మాట్లాడుతూ.. బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ కలిసి కట్టుగా పాటుపడాలని పిల్లల హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించాలని అదేవిధంగా వారి శారీరక, మానసిక ఒత్తిడిలను ఎల్లవేళలా కనిపెడుతూ ఉండాలని పిల్లలకు రక్షణ, సంరక్షణ, చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని అన్నారు. పిల్లలను అక్రమ రవాణా, హింస, బాలకార్మికులుగా దుర్వినియోగం కాకుండా అరికట్టాలని తెలిపారు. మహిళా కమీషన్ సభ్యురాలు సుదాం లక్ష్మి మాట్లాడుతూ అమ్మాయిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి షేక్ రసూల్ మాట్లాడుతూ జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్‌లు ఆరు ఉన్నాయని ఏమైనా సమస్య వచ్చిన వాటిని సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం పిల్లలకు సాంస్కృతిక నృత్యాలు నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పి.పద్మావతి, డిసిపి బసవరెడ్డి, డీసీపీవో చైతన్య కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని కేసీఆర్, ప్రశాంత్‌రెడ్డి రాజీనామా చేయాలి

● కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి, కేశవేణు

నిజామాబాద్ అర్బన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గత బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు ముందుగా కేసీఆర్, ప్రశాంత్‌రెడ్డిలు రాజీనామా చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నుడా చైర్మన్ కేశవేణు, గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డిలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రశాంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీపై, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌పై ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యంగా గత ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన పథకాల అమలుపై, గత పదేళ్లలో ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. పీసీసీ అధ్యక్షుడి దాకా ఎందుకు మీపై చర్చకు జిల్లా అధ్యక్షుడిగా తాను సిద్ధము అని సమయం, స్థలం చెప్పాలని ఆయన అన్నారు. పత్రిక సమావేశాలు పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదని బీఆర్ఎస్ హయాంలో జిల్లా మంత్రిగా ఉండి పదేళ్లలో చేసిన పనులపై, ఇచ్చిన హామీలపై ముందుగా ప్రశాంత్‌రెడ్డి రాజీనామా చేయాలని ఆతర్వాతే కాంగ్రెస్‌పై మాట్లాడాలని అన్నారు. ఇంటికొక ఉద్యోగం ఇవ్వలేదని 12 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదని, జిల్లాలో ఎక్కడ కూడా డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేదని ఇలా ఎన్నో హామీలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ నేతలు యేడాదిలో అమలు చేయలేని హామీలపై మాట్లాడటం సిగ్గుచేటన్నారు. దాదాపు 80 శాతం హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు శేఖర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, దయాకర్‌గౌడ్, వేణురాజ్, జావిద్ అక్రమ్, రేవతి, గడుగు రోహిత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శేఖర్‌పై దాడికి కాంగ్రెస్‌కు సంబంధం లేదు : కేశ వేణు

ఇటీవల నగర మేయర్ దండు నీతూకిరణ్ భర్త శేఖర్‌పై జరిగిన దాడికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని నుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు తెలిపారు. ఇది కేవలం భూవివాదాలతో జరిగిన సంఘటన అని గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన భూములను మేయర్ భర్త శేఖర్ కబ్జా చేశాడనే ఉద్రేకంతో రసూల్ అనే వ్యక్తి ఆయనపై దాడి చేశాడని తెలిపారు. రసూల్‌కు కాంగ్రెస్ పార్టీ సభ్యత్వమే లేదని ఎప్పుడైనా ఏదైనా ర్యాలీలో కానీ, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నాడేమోకానీ ఆయనకు పార్టీ సభ్యత్వం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి దాడితో సంబంధం ఉందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే మాట్లాడటం సరికాదని వారి మధ్య ఉన్న అంతర్గత విభేదాల వల్లే ఈ దాడి జరిగిందన్నారు. రసూల్ గతంలో శేఖర్ పక్కన బీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న వీడియోను నాయకులు ప్రదర్శించారు. నగరంలో నిజంగా ఎక్కడైనా కబ్జాలు జరిగితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో లేదా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కాంగ్రెస్ పార్టీ అధికారులకు సూచనలు ఇస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు.

రోడ్డుపై కూరగాయల విక్రయాలు జరపొద్దు

● ట్రాఫిక్ సమస్య లేకుండా పాతగంజ్‌లోనే అమ్ముకోవాలి

● వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి

ఖిల్లా, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ట్రాఫిక్ సమస్యను కలిగించే విధంగా రోడ్డుపై కూరగాయల వ్యాపారాలు జరపకూడదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి తెలిపారు. నగరంలోని పాతగంజ్ సమీపంలోని గోదాంరోడ్డులో ఇరువైపుల కూరగాయల వ్యాపారాలు చేసుకుంటూ ట్రాఫిక్ సమస్య తలెత్తె విధంగా వ్యవహరిస్తున్న చిరు కూరగాయల వ్యాపారులకు పాతగంజ్‌లో స్థలాన్ని ఆయన కేటాయించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన పాతగంజ్‌లో పరిశీలించి వ్యాపారాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. చిరు కూరగాయల వ్యాపారులు పాతగంజ్‌లోనే కూరగాయలను విక్రయించుకోవాలని సూచించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ సిబ్బంది గురురాజ్, సెక్యూరిటీగార్డ్ శ్రీనివాస్, కూరగాయల వ్యాపారులు, రైతులు ఉన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి,నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22 నుంచి పురుషులకు సెల్ ఫోన్ రిపేర్ 30 రోజులు, హౌజ్ వైరింగ్ టెక్నిషియన్‌కు 30 రోజులు, సీసీ ఇన్‌స్టలేషన్ 13 రోజులు పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 19-45 వయస్సులోపు కలిగి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ ప్రాంత యువకులు అర్హులన్నారు. ఆసక్తి గల వారు డిచ్‌పల్లి టీటీడీసీ క్యాంపస్ పక్కన గల ఎస్‌బీఐ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 08461-295428 నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

సిరికొండ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని గడ్కోల్‌లో పోరాట కార్యక్రమాలకు చెందిన కరపత్రాలను ఇతర సంఘ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.



చికెన్ ధరలు




రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.190	రూ.270	రూ. 295
వెన్‌కాబ్(కిలో)	రూ.200	రూ.280	రూ. 305



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.78700	రూ.72600	రూ.960

సినిమా గైడ్ నిజామాబాద్



పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : కంగువా (తెలుగు) (11.50, 3.15, 6.40, 10.10)
స్ర్కీన్-2 : గ్లాడియేటర్-2 (తెలుగు) (12.10)
: మట్కా (3.35, 7.00)
: క (10.25)
స్ర్కీన్-3 : అమరన్ (11.45, 3.15, 6.50)
: లక్కీ భాస్కర్ (10.25)
స్ర్కీన్-4 : క (1.00)
: లక్కీ భాస్కర్ (4.15)
: గ్లాడియేటర్-2 (ఇంగ్లీష్) (7.30)
: అమరన్ (10.45)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : అమరన్ (10.30, 4.25, 10.30)
: లక్కీ భాస్కర్ (1.30, 7.40)
స్ర్కీన్-3 : కంగువా (10.30, 4.30, 10.40)
: అమరన్ (1.30, 7.30)

దేవి : మట్కా (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : అమరన్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : కంగువా (3డి తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్: లక్కీ భాస్కర్ (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్